అధైర్య పడొద్దు అండగా ఉంటా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, డిసెంబర్ 4: నియోజకవర్గంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమని, నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని అండగా ఉంటానన్నారు. ఓటమిని గుణపాఠంగా తీసుకొని ప్రజల మెప్పు పొందేందుకు కృషి చేస్తామన్నారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు చేస్తానన్నారు. ప్రజలు మార్పును కోరుకున్నారని తిరిగి వారి మెప్పును పొందేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో సహకరించిన అందరికీ ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, నాయకులు దేవదాస్, రాజ్‌కుమార్, రమణ, చంద్రశేఖర్ రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు పరామర్శ



కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, డిసెంబర్ 4 : దవాఖానాలలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు చూసి బీఆర్ఎస్ ఓటమితో గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానాలో చికిత్స పొందుతున్న దుద్యాల మండలం కుదురుమళ్ల గ్రామానికి చెందిన రాములుగౌడ్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా గత నెల 30వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడి అదే దవాఖానాలో చికిత్స పొందుతున్న కొడంగల్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన కార్యకర్తలను పట్నం నరేందర్‌రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

బాలికపై అత్యాచారం కేసులో జైలుశిక్ష

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4: మంచాల మండలం దాద్‌పల్లి గ్రామానికి చెందిన సబావట్ అంజిత్ కుమార్ (28) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆరు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన బాలికను ప్రేమించినట్లు నటించి, అత్యాచారం చేసాడని ఇబ్రహీంపట్నం ఏసీపీ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ ఘటనపై 2017లో అతనిపై మంచాల సీఐ గంగారాం 285, 376 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చార్జిషీట్ ఫైల్ చేయగా, సోమవారం జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి తీర్పు వెలువరించారు. ఇరవై సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించటంతో పాటు రూ.25,000 జరిమానా విధించినట్లు ఏసీపీ తెలిపారు. బాధితురాలికి ప్రభుత్వం నుంచి రూ.10లక్షల పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి కఠిన కారాగార శిక్ష పడేందుకుకు కృషిచేసిన సీఐ గంగారాం, ఏపీపీ సునీత కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అభినందించి రివార్డు అందించనున్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయవాదులను సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

మర్పల్లి, డిసెంబర్ 4 : విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సహాయ కౌన్సిల్ వెంకటేశం, డిప్యూటీ కౌన్సిల్, న్యాయవాది రమేశ్ తెలిపారు. సోమవారం మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అందుకు అవసరమైన చట్టాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా న్యాయ వాదులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ పండరీనాథ్, ఉపన్యాసకులు గురు పాదప్ప, వీరేశం, భాస్కర్, కార్తీక, రఘువీర్ దాస్, లక్ష్మణ్, మాజీద్, వెంకటేశం, పెంటయ్య, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పిన రైతులు

బొంరాస్‌పేట, డిసెంబర్ 4 : వానాకాలం ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. వానాకాలంలో రైతులు పండించిన ధాన్యం కోసి పొలాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టి వారం రోజులవుతున్నా అధికారులు మాత్రం ఇంకా తూకం చేయడం ప్రారంభించలేదు. అదే విధంగా బొంరాస్‌పేట మండల కేంద్రంలో మాత్రమే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మిగతా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను నేటికీ ప్రారంభించలేదు. మరోవైపు తుఫాను భయంతో రోడ్లపై, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోతుందన్న భయంతో రైతులు ధాన్యంపై ప్లాస్టిక్ కవర్లను కప్పి కాపాడుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్పస్వామికి అభిషేకం

కులకచర్ల, డిసెంబర్ 4 : మండల కేంద్రంలోని అయ్యప్పకొండపై అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములు అయ్యప్పస్వామికి అభిషేక కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సతీశ్‌గురుస్వామి ఆధ్వర్యంలో వివిధ రకాల నైవేద్యాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఈశ్వరయ్య, చంద్రశేఖర్, శివకుమార్ అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 4: పట్టణంలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో సోమవారం అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వహకులు బసప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, రాఘవేందర్, కౌన్సిలర్ నందీశ్వర్, భద్రప్ప పాల్గొన్నారు

యువకుడి అదృశ్యం

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 4: అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఇజమల్ల శివకుమార్ అనే యువకుడు అదృశ్యమయ్యాడు. అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ మన్మోహన్ కథనం ప్రకారం.. సీసీ కెమెరాల పని నేర్చుకునేందుకు వెళ్తున్నానని చెప్పి గతనెల 10న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శివకుమార్ చాక్లెట్ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని చెప్పారు. ఆచూకీ తెలిస్తే 87126 62650 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

26మంది విద్యార్థులకు అస్వస్థత

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 4 : చేవెళ్ల మండల పరిధి ఊరెళ్ల గ్రామ రెవెన్యూలోని సాగర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న తెలంగాణ బీసీ వెల్ఫేర్ బాలికల సంక్షేమ వసతి గృహం (ఎంజేపీటీబీఎస్‌డబ్ల్యూఆర్ఎస్)లో 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం విద్యార్థులకు కడుపునొప్పి రావడంతో విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను చేవెళ్లలోని ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు.

ప్రేమ జంట ఆత్మహత్య

బొంరాస్‌పేట, డిసెంబర్ 4: ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్న ఘటన దుద్యాల మండలం లగచెర్లలో జరిగింది. ఎస్సై శంకర్ కథనం ప్రకారం లగచెర్ల గ్రామానికి చెందిన ఎండీ మస్కిన్(21) అదే గ్రా మానికి చెందిన బాలిక (13) ఆరు నెలలుగా ప్రేమించు కుం టున్నా రు. విషయం బాలిక ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు మంద లించారు. ఆమెకు మరో యువకుడితో పెళ్లి చేయాలని చూ స్తుండ డంతో ఆదివారం రాత్రి గ్రామానికి సమీపంలోని చెట్టుకు ఉరే సుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీపీ ఇంటిపై దాడి : పోలీసులకు ఫిర్యాదు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 4 : మండలంలోని పోచారం గ్రా మంలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. ఈ సమయంలో ఇంటి ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు, మెయిన్‌గేట్‌ను ధ్వంసం చేశారని ఎంపీపీ తెలిపారు. దాడికి పాల్పడిన తీరును సీసీ కెమెరాల ద్వారా పోలీసు అధికారుల సహకారంతో పరిశీలించారు. ఈ మేరకు మల్‌రెడ్డి రంగారెడ్డి అనుచరులతో ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962